




# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 11-08-2024 | సంపుటి : 06 | సంచిక : 323 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## వయనాడ్‌లో ప్రధాని మోదీ ఏరియల్ సర్వే



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్నూరు విమానాశ్రయం నుంచి వయనాడ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రకోపానికి తుడిచిపెట్టుకుపోయిన ప్రాంతాల్లో మోదీ పర్యటిస్తున్నారు. కొండచరియలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ సాగుతున్న సహాయక చర్యలు, బాధితుల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రధాని వెంట కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపి, స్థానిక అధికారులు ఉన్నారు.కాగా, వయనాడ్ విళయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పీఎం మోదీ పర్యటిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వయనాడ్ జిల్లాలో ప్రకృతి ప్రకోపానికి తుడిచిపెట్టుకుపోయిన ప్రాంతాల్లో మోదీ పర్యటిస్తున్నారు. తాజాగా కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మోదీ సందర్శించారు. అక్కడ సాగుతున్న సహాయక చర్యలు, బాధితుల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఇవాళ ఉదయం ప్రత్యేక విమానంలో కన్నూరు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి వయనాడ్ చేరుకున్నారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపితో కలిసి కొండచరియలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.కాగా, వయనాడ్ విళయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పీఎం మోదీ పర్యటిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది సరైన నిర్ణయమన్నారు. ఇది సరైన నిర్ణయమన్నారు. ఇప్పటికైన వయనాడ్ విళయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

### చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
### అవగాహనా వాకథాన్‌లో హోంమంత్రి అనిత





విజయవాడ,ఆగస్ట్10 : దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, చదువుకున్న వారు సైతం మోసపోతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని అనిత తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక సామాజిక మాధ్యమాలు, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు. లోన్‌యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయ బృందం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. రోజుకు 5 నుంచి 6 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు, ఐఏఎస్‌లు.. ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్.. మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సీపీ కోరారు.

## ఏపీలో ఘోర రైలు ప్రమాదం!





విజయవాడ కు బయలుదేరిన ధర్మవరం రైలులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ట్రైన్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరుకు చేరుకోగానే.. ట్రైన్ లో ఉన్నట్టుండి మంటలు వ్యాపించాయి.అయితే ఈ మంటలు బోగీ కింది భాగం నుండి వ్యాపించినట్టు సమాచారం. ట్రైన్ ప్రొద్దుటూరు ప్లాట్ ఫాం చేరుకోగానే అక్కడ ఉన్నటువంటి ప్రయాణికులు మంటలను గమనించి, రైలు లో ఉన్న ప్రయాణీకులను అప్రమత్తం చేశారు. దీంతో ప్రయాణీకులు వెంటనే రైలు నుండి బయటకు దూకేయడంతో ప్రమాదం తప్పింది. తర్వాత రైల్వే సిబ్బంది తేరుకొని మంటలను ఆర్పడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో ప్రయాణీకులకు ఉపశమనం లభించింది. తర్వాత రైల్వే సిబ్బంది ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.రైల్వే పోలీసులకు సమాచారంఇచ్చి దర్యాప్తు జరుపుతామని రైల్వే అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తున్నాం: రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్: తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మొక్కలు నాటారు. ఏవియేషన్ సెక్యూరిటీ కల్చరల్ వీక్‌లో భాగంగా 10 కె రన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శంషాబాద్ విమానాశ్రయానికి చంద్రబాబు హయాం లోనే బీజం పడిందని, అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారంటూ విమర్శలు చేశారని, బాబు దూరదృష్టితోనే అంతర్జాతీయ స్థాయిలో శంషాబాద్ విమానాశ్రయానికి పేరు వచ్చిందని ప్రశంసించారు.



## ఆలస్యమైనా నిజాయితీ, సత్యమే గెలిచాయి : మనీశ్ సిసోడియా



న్యూఢిల్లీ: ఆలస్యంగానైనా నిజాయితీ, సత్యమే గెలిచాయని ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయ్యి 570 రోజులకుపైగా జైల్లో ఉన్న మనీశ్‌సిసోడియాకు బెయిల్ లభించడంతో.. శుక్రవారం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఇవాళ ఉదయాన్నే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మనీశ్‌సిసోడియాతోపాటు పలువురు ఆప్ నేతలు కూడా ఉన్నారు. సిసోడియా మాట్లాడుతూ.. భజరంగ్ బలి ఆశీర్వాదంతోనే తాను జైలు నుంచి బయటకు వచ్చానని చెప్పారు. త్వరలో సీఎం కేజ్రీవాల్ కూడా భజరంగ్ ఆశీర్వాదంతో జైలు నుంచి విడుదలవుతారని అన్నారు. ఆ తర్వాత సిసోడియా సహా ఆప్ నేతలంతా మహాత్మాగాంధీ స్మారకమైన రాజ్‌ఘాట్‌కు వెళ్లి గాంధీజీకి నివాళులు అర్పించారు.ఆ తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిసోడియా మాట్లాడు తూ.. ఆలస్యమైనా ఆఖరికి నిజా యితీ, సత్యమే గెలిచాయని వ్యాఖ్యా నించారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిం దని సిసోడియా చెప్పారు. ఓ ఏడెనిమిది నెలల్లో తనకు న్యాయం జరుగుతుందని భావించానని, కానీ 17 నెలల కాలం పట్టిందని అన్నారు. ఆలస్యమైన సత్యమే గెలువడం సంతోషకరమని చెప్పారు. రాజ్‌ఘాట్‌లో ఏర్పాటు చేసిన సభలో సిసోడియా ప్రసంగిస్తూ.. ఆలస్యమైనా ఆఖరికి నిజాయితీ, సత్యమే గెలిచా యని వ్యాఖ్యానించారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. ఓ ఏడెనిమిది నెలల్లో తనకు న్యాయం జరుగుతుందని భావించా నని, కానీ 17 నెలల కాలం పట్టిందని అన్నారు. ఆలస్యమైన సత్యమే గెలువడం సంతోషకరమని చెప్పారు. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై ప్రతిపక్ష కూటమి ఏకతాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని సిసోడియా అన్నారు. ఇవాళ జైల్లో ఉన్నది ఆప్ కార్యకర్తలు, నేతలేగదా మనకెందుకు అనుకుంటే.. రేపు మీ వంతు కూడా రావచ్చని వ్యాఖ్యానిం చారు. అందరం ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితే నియంతృత్వం అంతమవుతుందని, కేజ్రీవాల్ కేవలం 24 గంటల్లోనే జైలు నుంచి బయటికి వస్తాడని అన్నారు.

## రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు అందలేదు: మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్: ఎస్సి వర్గీకరణకు మద్దతుగా నిలబడిన ప్రతి నాయకుడికి కృతజ్ఞతలు చెబుతున్నానని ఎంఆర్‌పిఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగా తెలిపారు. శనివారం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ తీర్పును దక్షిణాదిలో నలుగురు సిఎంలు వెంటనే స్వాగతించడం మంచి పరిణామం అని కొనియాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేద న్నారు. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని నరేంద్ర మోడీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని, ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాకారం కావడంలో ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా పాత్ర ఎంతో ఉందని ప్రశంసించారు. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల్లో వెంటనే అమలు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేయాలని పిఎం మోడీకి విజ్ఞప్తి చేశామన్నారు.

## 15 నుంచి ఫ్రీ బస్సు సర్వీసులు




విజయవాడ, ఆగస్టు 10 ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 1400 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామని, ప్రయాణీకులకు భద్రత, సుఖప్రయాణం ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ప్రారంభించనున్న నేపథ్యంలో విజయవాడలో ఆర్టీసీ బస్ భవన్‌లో అధికారులు, కార్మిక సంఘాలతో సమీక్ష నిర్వహించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత నిలిచిపోయిన కారుణ్య నియామకాలపై అధికారులతో చర్చించినట్టు చెప్పారు. ఏపీఎస్ ఆర్టీసీ చిన్న గ్రామాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల ప్రజలతో అనుసంధానమై ఉందని, సంస్థను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు మంత్రివ రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. కార్మికులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పారు.ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో బోర్డర్ చెక్ పోస్ట్‌లను మూసేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని, గతంలో కేంద్రం ఆదేశాలతో బోర్డర్ చెక్ పోస్టులు మూసేశామని, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణాపై నిఘా ఉంచుతామని చెప్పారు. గత ఐదేళ్లలో ఖనిజాలు, రేషన్ బియ్యం, జంతువులు అక్రమంగా రవాణా చేశారని ఇకపై అటువంటివి జరగడానికి వీల్లేదని రవాణా శాఖ సిబ్బందికి స్పష్టం చేశారు.గతంలో జరిగిన అక్రమాలు ఇకపై జరగడానికి వీల్లేదని సూచించారు. తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వంలో ఆరేడు నెలలుగా ఆర్‌సి కార్డులు కూడా జారీ చేయలేదని, హైసెక్యూరిటీ కార్డుల్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో నాణ్యమైన సేవలు అందిస్తామన్నారు.19-24 మధ్య ఆర్టీసీ నిర్వీర్యమైపోయిందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తామన్నారు. అమరావతి బ్రాండ్ ఏసీ బస్సుల్ని కొనసాగిస్తామని మంత్రి ప్రకటించారు. అమరావతి బ్రాండ్‌తో బస్సుల్ని కొనసాగిస్తామని చెప్పారు. ఆర్టీసీ ప్రాంగణాల్లో శుభ్రతపై చర్యలు తీసుకోవాలని యాజ మాన్యానికి సూచించారు. అధికారు లపై తాము జులుం ప్రదర్శించమని, కార్మికుల సమస్యలు పట్టించుకోని అధికారుల్ని మార్చినట్టు చెప్పారు. రాష్ట్రంలో ఆర్టీసీ కి 1400 కొత్త బస్సులు కొనుగోలుచేశామని తెలి పారు.విజయవాడ జోన్ 2 కు సంబం ధించిన 26 స్టార్ లైనర్, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రయాణీకులు కార్మికులు రెండు కళ్ళు లాంటి వారని, కార్మికుల, ప్రయాణీకుల క్షేమం తమకు ముఖ్యమ న్నారు. గత ప్రభుత్వం గత ఐదేళ్ళలో ఆర్టీసీకి ఒక్క బస్సు ను కూడా కొను గోలు చేయలేదన్నారు. ప్రయాణీకుల భద్రతకు, సుఖవంతమైన ప్రయాణా నికి ప్రాధాన్యత ఇచ్చి కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామ న్నారు.సిబ్బ ంది కూడా ప్రయాణీకులు అధికంగా ప్రయాణించి పనిచేస్తోందని, ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 11-08-2024

## ఉపకులాల రిజర్వేషన్ సరే... లెక్కలు సంగతేంటీ

ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబా టులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈ నేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా వారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుంది. కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కులగణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అత్యంత అణగారిన కులసమూహాలు భరిస్తున్న చారిత్రక అన్యాయాలను తొలగించే సాధనంగా భారతదేశంలో కుల ఆధారిత రిజర్వేషన్ మొత్తం మార్గం (పథం) అనేక సామాజిక, -రాజకీయ, చట్టపరమైన సవాళ్లతో చుట్టుముట్టబడింది. నేడు మన ముందున్నటువంటి కీలకమైన ముఖ్య అంశం ఏమిటంటే మనుస్మృతిచే ఉపమానవులుగా భావించబడిన 'అంటరాని' షెడ్యూల్డ్ కులం (ఎస్‌సి) లేదా 'దళితులు'లోని ఉప-కుల సమూహాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ గురించి నేడు చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి, కొన్ని రాష్ట్ర శాసన సభలు ఉపకులాల ఆధారంగా రిజర్వేషన్ కోసం చట్టాలను రూపొందించినప్పటికీ, 2009 నుండి ఉపకుల రిజర్వేషన్లు అమలులో మాత్రం దీనికి సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అత్యంత విజయవంతమైనది. మరోవైపు, కర్ణాటకలో ఉపకులాల రిజర్వేషన్‌పై 2012లో సదాశివ కమిషన్ తన నివేదికను సమర్పించింది. కర్ణాటకలోని వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అది సిఫార్సు చేసిన షెడ్యూల్డ్ కులాల అంతర్గత కోటాను అమలు చేయలేకపోయాయి. అయితే అఖిల భారతస్థాయిలో ఉపకుల సమూహాల మధ్య రిజర్వేషన్ల అసమాన పంపిణీతో సహా కులాంతర అసమానతలు, అసమానతలకు సంబంధించి సమగ్రమైన, ఖచ్చితమైన డేటా ఇప్పటికీ లేదు. అటువంటి డేటా గనుక ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగలులోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలను గుర్తించడంలో, వారి సమర్ధవంతమైన అభ్యున్నతికి సంబంధించిన విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుంది. ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈనేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభావారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుందికులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కుల గణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కుల నిర్మూలన దిశలో మొదటి అడుగువేయాలనే దానికి కుల గణన అనివార్యమైన చర్య. కులం నిర్దిష్ట వాస్తవికతను గుర్తించడానికి కులగణన ప్రధానంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఎస్సి, ఎస్‌టిలకు ఉపకుల రిజర్వేషన్లపై ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2వ తేదీ ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. కులాంతర అసమానతలను నిర్ణయించడానికి మొదటి అడుగు అయిన అనివార్యమైన, విశ్వసనీయమైన కులగణన ఆవశ్యకత గురించి ఈ తీర్పు అసలు ప్రస్తావించలేదు. తమ పరిశీలనలో 'ఉప-కులం' తీర్పులో భాగమైన న్యాయమూర్తులు కూడా కట్టుబడి ఉండకపోయినా, షెడ్యూల్డ్ కులాల వర్గానికి కూడా 'క్రీమీలేయర్' అజెండాను విస్తరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారని వెల్లడించారు. తీర్పులో భాగమైన జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రత్యేకించి రిజర్వేషన్ ప్రయోజనాల నుండి వారిని పూర్తిగా మినహాయిం చడానికి 'ఎస్‌సిలు, ఎస్‌టిలలో క్రీమీలేయర్‌ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికస్థితి మార్పు అనేది అంటరానితనం, కుల అణచివేతను మార్చదు అనే అవగాహనను ఇది ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవైపు క్రీమీలేయర్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యు ఎస్) రిజర్వేషన్‌లు రెండింటినీ సమర్థిస్తూ అదే సమయం లో షెడ్యూల్డ్ కులం/ షెడ్యూల్డ్ తెగలులో ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు నిలబడిన హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల మొత్తం వర్ణపటం కూడా ఇదే దృక్పథాన్ని పంచుకుంటుంది. ఒకవైపు సుప్రీం కోర్టు ఉపకుల తీర్పును సమర్థిస్తూ, మరొక వైపు వ్యతిరేకిస్తున్న శక్తులు, వారి మిత్రపక్షాల ద్వంద్వ ఆటను అన్ని కుల వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. కులగణన ద్వారా కులానికి సంబంధించిన నిర్దిష్టమైన, సాక్ష్యం-ఆధారిత డేటాను సేకరిం చడం, బహిరంగంగా విడుదల చేయడంపై వారికి అయిష్టత. ఈ చర్య ద్వారా బ్రాహ్మణ పాలక వర్గాల ఉద్దేశం ఎస్‌సి/ ఎస్‌టి రిజర్వేషన్‌లను పలుచన చేయడం, అయోమయాన్ని నాటడం, అంటరాని, అణగారిన కులాల మధ్య అనైక్యతను బలోపేతం చేయడం దీన్ని ముఖ్య ఉద్దేశం.

## బ్యాంకింగ్ చట్టాల్లో సవరణలు చేస్తాం..

### ఆర్బీఐ డైరెక్టర్ల సమావేశంలో ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ: చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్యాంకింగ్ చట్టాల్లో సవరణలు చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అదేవిధంగా నామినీ చట్టాల్లో కూడా మార్పులు తీసుకువస్తామని ఆమె ప్రకటించారు. ఈ మార్పుల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థ కస్టమర్ ఫ్రెండ్లీగా మారుతుందని చెప్పారు. శనివారం ఢిల్లీలో జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌ల సమావేశంలో నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులకు ఆమె పలు సూచనలు చేశారు. అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లపై దృష్టి సారించాలని సూచించారు. బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కూడా తక్కువగా ఉన్నాయని అన్నారు. కాగా అనేక ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం



చూపాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిర్ణయించారు. ఈ క్రమంలోనే శుక్రవారం లోక్‌సభలో బ్యాంకింగ్ చట్టాల సనవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దేశంలోని బ్యాంకుల వద్ద ప్రజలకు సంబంధించిన అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు పెరగటంపై కూడా మోదీ సర్కార్ దృష్టి సారించింది. రిజర్వు బ్యాంక్ అందించిన వివరాల ప్రకారం మార్చి 31, 2024 చివరి నాటికి వార్షిక ప్రాతిపదికన బ్యాంకుల వద్ద ఎవరూ క్లెయిమ్ చేయని సొమ్ము 26 శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే ఒక ఖాతాకు కస్టమర్లు నలుగురు నామినీలను ఎంపిక చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలని బ్యాంకింగ్ చట్టాల సనవరణ బిల్లు 2024 నిర్ణయించింది. దీనికి ముందు వరకు ఒక ఖాతాకు కేవలం ఒక నామినీని మాత్రమే కస్టమర్లు ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉండేది. కొత్త చట్టాలు అమలులోకి వస్తే తదనుగుణంగా నామినీలను వినియోగదారులు పెంచుకోవచ్చు. ఈ మార్పు ద్వారా సదరు ఖాతాదారులు మరణిస్తే డిపాజిట్లు లేదా ఇతర మె?త్తాన్ని క్లెయిమ్ చేసుకోవటానికి చట్టపరంగా నామినీలకు అవకాశం కల్పించబడుతుంది. దాంతో భారీగా పెరుగుతున్న అన్ క్లెయిమ్డ్ డిపాజిట్‌లకు అడ్డుకట్ట వేయవచ్చు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం ఏకకాలంలో 4 చట్టాలను సవరించేందుకు ప్రయత్నించటాన్ని ఆర్ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు.

## గురుకుల విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే : ఎమ్మెల్యే సంజయ్

హైదరాబాద్ : గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన



హత్యలే అని ఎమ్మెల్యే చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు మంచాన పడ్డ మన్యం అని వార్తలు చూసేవాళ్లం. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఆ న్యూస్ కనబడకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచాన పడ్డ గురుకుల విద్యార్థులు అని రోజు వార్తలు వస్తున్నాయి. విద్యార్థుల మరణాలపై మంత్రులు, అధికారుల నుంచి స్పందన లేదు. తన సొంత నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని, వారిలో ఇద్దరు మరణించారని తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి విచారణ కూడా జరగలేదు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే.. ఇది ప్రభుత్వ హత్య. బాధ్యతగల లీడర్‌గా నేను ఈ మాటలు మాట్లాడను. కానీ రేవంత్ ప్రతిపక్షంలో ఉంటే ఈ విధంగానే మాట్లాడేవారు అని సంజయ్ పేర్కొన్నారు. గురుకుల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో 1,200 గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురుకులాల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జాగ్రత్తలు తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు అందించడంతో.. వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ మండిపడ్డారు.

## పట్టపగలు నడిరోడ్డుపై గొంతు నులిమి చెల్లిని చంపిన అన్నయ్య

లక్నో: మతాంతర వివాహం చేసుకుంటానని చెప్పడంతో చెల్లిని అన్న పట్టపగలు నడిరోడ్డుపై ఆమె గొంతు నులిమి హత్య చేసిన సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మీరట్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. నగ్లాషేక్ ప్రాంతంలో మహ్మద్ హాసీన్ అనే వ్యక్తి తల్లిదండ్రులు, ముగ్గురు సోదరులు, ముగ్గురు సోదరీమణులతో



కలిసి ఉంటున్నాడు. హాసీన్ ఎలక్ట్రీషియన్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతడి చెల్లెలు మోహిత్ అనే యువకుడిని ప్రేమించింది. మతాంతర వివాహం చేసుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆమెకు మరో వ్యక్తితో పెళ్లి నిశ్చయం చేశారు. దీంతో ఇంట్లో కుటుంబ సభ్యులతో యువతి పలుమార్లు గొడవకు దిగింది. బుధవారం తన చెల్లి ప్రేమ వ్యవహారంపై హాసిన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో ఇద్దరు మధ్య గొడవ జరగడంతో చెల్లిపై అన్న దాడి చేశాడు. యువతి తన అన్నయ్య నుంచి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించింది. ఆమెను వెంబడించి పట్టపగలు నడిరోడ్డుపై తన సోదరి గొంతు నులిమి హత్య చేశాడు. గ్రామస్థులు కళ్లప్పగించి చూశారే కాని ఎవరు అడ్డుకోలేదు. కొందరు వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ గా మారాయి. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## బ్రెజిల్‌లో కుప్పకూలిన విమానం..

బ్రెసిలియా: బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావో పాలోలోని గువారుల్హోస్ వెళ్తున్నది. ఈ క్రమంలో విన్హెడో పట్టణంలో విమానం కుప్పకూలిపోయింది. విమానంలో 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. విమానం ఓ ఇంటిపై కూలిపోయిందని, అయితే నివాసితులు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ప్రమాద ఘటనపై అధ్యక్షుడు లుయిజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు. కాగా, విమానం కూలిపోతుండగా స్థానికులు తీసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. విమానం గాలిలో గింగిరాలు తిరుగుతూ చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.



## ఆళ్లగడ్డలో వినూత్నంగా పెళ్లి పందిరిలో రక్తదాన శిబిరం..




ఆళ్ళగడ్డ ప్రతినిధి ఆగస్టు 10 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో నందిని పల్లె గ్రామానికి చెందిన తలారి మహేంద్ర తన వివాహం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. రక్తదానంపై ప్రజల్ని చైతన్యవంతులు చేసేందుకు ఈ కార్యక్రమం తలపెట్టినట్లు వరుడు తెలిపారు. ఈ సందర్భంగా పెళ్లికి వచ్చిన బంధుమిత్రులతో మరియు వరుడు ఫ్రెండ్స్ తో రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా వరుడు మహేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తనలాగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని అలాగే యువత ముందుకు వచ్చి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. అలాగే సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వరుడు తలారి మహేంద్రను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు అచ్చు, ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం మహమ్మద్ హుస్సేన్ మరియు వరుడు ఫ్రెండ్స్ బంధువులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రౌఫ్ రాజీనామా

ఢాకా: బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రౌఫ్ తాలూక్దార్‌రాజీనామా చేశారు. దేశంలో సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. నిరసనకారులు ఇటీవల కేంద్ర బ్యాంక్‌కు చెందిన ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించారు. బంగ్లా బ్యాంక్ గవర్నర్ శుక్రవారం తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల వైదొలుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయనకు ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం ఇండియాలో తలదాచుకుంటున్నారు. అయితే ఘటన నేపథ్యంలో ఆందోళనకారులు ఢాకాలో ఉన్న బంగ్లాదేశ్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలోకి చొరబడ్డారు. అధికారులు రాజీనామా చేయాలని డిమాండ్



చేశారు. అబ్దుల్ రౌఫ్ 2022 జూలైలో బంగ్లా బ్యాంక్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో దేశంలో తీవ్ర కరెన్సీ పతనం, అధిక ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే మార్కెట్ల వడ్డీ రేట్లలో సరళతరమైన మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారు. కానీ బ్యాంకింగ్ రంగంలో రుణాల డిఫాల్ట్ కేసులు ఆ సమయంలోనే పెరిగినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. కరోనా మహమ్మారి తర్వాత బంగ్లాదేశ్ ఆర్థికంగా కోలుకోలేకపోయింది. కర్ఫ్యూలు, ఇంటర్నెట్ బ్లాకౌట్స్ వల్ల తీవ్ర వత్తిడికి లోనైంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి గత ఏడాది 4.7 బిలియన్ల రుణాన్ని తీసుకున్నది.

## త్వరలో ఇండియాలో ఏమి జరుగనున్నది?!

ముంబై: స్టాక్ మార్కెట్ లో సంచలన వ్యాఖ్యలు పోస్ట్ పెట్టే హిండెన్ బర్గ్ తాజాగా సంచలనాత్మక ట్వీట్ చేసింది. నేడు(ఆగస్టు 10న) 'త్వరలో ఇండియాలో పెద్ద ఘటన జరుగనుంది' అని రాసింది. హిండెన్ బర్గ్ రీసెర్చ్ అనేది షార్ట్-సెల్లింగ్ సంస్థ. ఓ బడా ఇండియన్ కంపెనీ హస్తం ఉండబోతున్నది అని సూచనప్రాయంగా తెలిపింది. ఇదివరలో 'అదానీ గ్రూప్' మీద కూడా వ్యాఖ్యానించి ఆ కంపెనీ షేర్లు గణనీయంగా పతనమయ్యేలా చేసింది. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్ నియమాలను ఉల్లంఘించిందని పేర్కొంది. అదానీ కోర్టుకు లాగుతానని బెదిరించినప్పటికీ ఏమీ చేయలేదు. కాగా నాడు అదానీ గ్రూపుకు 100 బిలియన్ డాలర్ల నష్టం జరిగింది. అయితే హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలన్ని నిరాధారమైనవేనని అదానీ గ్రూప్ ఖండించింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే అదానీ-హిండెన్ బర్గ్ ఇష్యూ ను కోర్టు పర్యవేక్షణలో పరిశోధించాలంటూ దాఖలైన పిటిషన్ ను భారత సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. అది కూడా సెబీ నివేదిక ఆధారంగా. దాంతో ఆ కథ అక్కడితో ఆగిపోయింది. కానీ ఇప్పుడు హిండెన్ బర్గ్ ఏ కంపెనీ గురించి సంచలన వ్యాఖ్య చేసిందో తెలియడంలేదు.



## నందికొట్కూరులో సిద్ధార్థరెడ్డికి చెక్...

కర్నూలు, ఆగస్టు 10, ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్ధమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీ ల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉ న్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్దార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. మున్ముందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చుడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

## గవర్నర్ గిరిపై టీడీపీ నేతల కన్ను

విజయవాడ, ఆగస్టు 10, (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి ప్రారంభమైంది. ఇదే విషయాన్ని పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో చంద్రబాబు వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి అన్ని రకాల పదవులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. మూడు పార్టీల కూటమి కావడంతో ఒకటికి రెండుసార్లు ఆలోచించి పదవులు కేటాయించాల్సి ఉంటుంది. అయినా సరే తెలుగుదేశం పార్టీకి తొలి ప్రాధాన్యం అని చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. అయితే నామినేటెడ్ పదవులు విషయంలో గ్రామస్థాయి కార్యకర్త నుంచి మాజీ మంత్రుల వరకు కాచుకొని కూర్చున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు ఉన్నారు. అవసరాలు రీత్యా వారు పక్కకు తప్పుకున్నారు. వారసులకు ఛాన్స్ ఇచ్చారు. అయినా సరే గౌరవప్రదమైన రిటైర్మెంట్ ను కోరుకుంటున్నారు. అటువంటి వారిలో పూసపాటి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు లాంటి వారు ఉన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి వీరు పని చేస్తున్నారు. చంద్రబాబుకు సమకాలీకులు. అత్యంత సన్నిహితమైన నాయకులు. చంద్రబాబుకు కావాల్సిన వారు కూడా. అయితేవీరికి రాజ్యసభ పదవులు కానీ.. అంతకుమించి పదవులు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. వారు కూడా దానికోసమే ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. వీరికి చిన్నా చితకా పదవులు ఇస్తే తీసుకునే ఛాన్స్ లేదు. అది హుందాగా ఉండదు కూడా. అందుకే వీరి విషయంలో చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.అశోక్ గజపతిరాజు సీనియర్ నాయకుడు. విజయనగరం సంస్థానాధీశుడు. పార్టీ కోసం కష్టపడ్డారు. చంద్రబాబు వెన్నంట నడిచారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. ఈసారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తన కుమార్తెకు అసెంబ్లీకి పంపించారు. అయితే అశోక్ గజపతి రాజుకు టీటీడీ చైర్మన్ పదవిని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అందుకు ఆయన సున్నితంగానే తిరస్కరించినట్లు సమాచారం. ఆయన మనసు గవర్నర్ పదవి పై ఉన్నట్లు తెలుస్తోంది.ఆ పదవితోనే తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అశోక్ చెబుతున్నట్లు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.యనమల రామకృష్ణుడు సైతం చంద్రబాబుకు అత్యంత సన్నిహిత నేత. ఆర్థిక శాఖ మంత్రిగా, శాసనసభ స్పీకర్ గా సేవలందించారు. టిడిపి క్లిష్ట సమయంలో ట్రబుల్ షూటర్ గా పని చేశారు. అందుకే ఆయన సైతం తనకు మంచి పదవి కావాలని కోరుకుంటున్నారు. అప్పుడే హుందాగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెబుతున్నారు. అయితే చంద్రబాబు ఆయనకు రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. కానీ రామకృష్ణుడు మాత్రం పెద్దగా ఆసక్తి చూపలేదని సమాచారం. జాతీయ రాజకీయాలకంటే గవర్నర్ గిరి కావాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీది కీలక పాత్ర. ఆ పార్టీకి ఉన్న 16 పార్లమెంట్ స్థానాలతోనే ఎన్డీఏ నిలబడింది. అందుకే తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో ప్రాధాన్యం దక్కుతోంది. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక గవర్నర్ పోస్ట్ వచ్చే అవకాశం ఉంది. దానికోసమే ఈ ఇద్దరు నేతలు పోటీ పడుతున్నారు. అయితే ఇద్దరూ కావాల్సినవారు, ఆపై సన్నిహితులు కావడంతో చంద్రబాబు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

# ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం బృందం

గుంటూరు, ఆగస్టు 10, నూతన మద్యం పాలసీని తీసుకురావాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. 2014 ? 2024 మధ్య ఎక్సైజ్ పాలసీల మధ్య తేడా, ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై రాష్ట్ర కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. 2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా లేకుండా, పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన ఎక్సైజ్ శాఖ పునర్ని ర్మాణం, నేరాలు, ఆదాయ నష్టాల పెరుగుదలకు దారి తీశాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల మద్యం పాలసీల అధ్యయనానికి కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలోనే రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీక?త పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరింది. ప్రస్తుతం ఉన్న ఎస్ఈబీని రద్దు చేసి, ఎక్సైజ్ లో కలిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది.మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు చేయాలన్నది ఏపీ సర్కార్ లక్ష్యంగా ఉంది. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుందని కేబినెట్ అంశాలను వివరించిన మంత్రి పార్థసారథి తెలిపారు.రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నామని అంతేకాక, ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు మంత్రి పర్థసారథి వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్, రిహాబిలిటేషన్ విధానాన్ని అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. కూడా సమర్థవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బృందాలు పర్యటిస్తున్నాయి.2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాలుగా లబ్ధి పొందాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించిందని, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, జాతీయ స్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్ లో అందుబాటులో లేకుండా చేసిందని, నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించిందని మంత్రి పార్థసారథి తెలిపారు.ఇప్పటికీ చాలా చోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం. దీంతో వీటన్నింటి భాగస్వామ్యంతో కొత్త పాలసీ రాబోతోందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి వివరించారు.

## ఆళ్ళగడ్డ లోని అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

అళ్లగడ్డ,ఆళ్ళగడ్డ లోని అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఘనత టీడీపి అదినేత చంద్రబాబు దే నని అన్నారు.అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపుతున్నారన్నారు.సైకో



జగన్ రెడ్డి పాలనలో పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటిన్లు రద్దు చేశారని మండిపడ్డారు.పేదవారు ఎవరు ఇబ్బంది పడకూడదనే మన ప్రభుత్వం రాగానే మళ్లీ అన్న క్యాంటీన్ అమల్లోకి తెస్తున్నామన్నారు.ఈ అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే టిఫిన్ , భోజనం ఏర్పాటు చేశామన్నారు.ఈ అన్నా క్యాంటీన్లో ప్రతి పేదవారికి మూడు పూటలా భోజనం అందుతుందని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే ఉన్నామన్నారు.ఆళ్ళగడ్డ కు 2 అన్నా క్యాంటీన్లు తీస్కొస్తా అని నేను గతంలో మాటివ్వడం జరిగింది... ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు , మంత్రి నారాయణ ల సహకారంతో 2వ విడతలో 2 వ అన్నా క్యాంటీన్ ను తీస్కొస్తానని తెలిపారు.మొదటి అన్నా క్యాంటీన్ లో ఇప్పటికే దాదాపు 95% వరకు పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు.ఈ అన్నా క్యాంటీన్ ను ఆగష్టు 15 కు ప్రారంభిస్తాం...ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...శవ రాజకీయాలు చేస్తూ పేదోడి నోటికాడ కూడును లాగేసిన సైకో జగన్కు ప్రజలు బాగానే బుద్ధి చెప్పారన్నారు.ప్రజల క్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడే ఉంటుందని తెలిపారు.చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆదుకున్నారు.వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచారు.ఈ జగన్ పరామర్శించడానికి వచ్చి పథకాల గురించి మాట్లాడుతున్నాడు తప్ప బాధిత కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు మండిపడ్డారు.ఎవరికైనా ఏదైనా జరిగితే చుట్టం చూపుగా రావడం వచ్చి శవ రాజకీయాలు చేయడం తప్ప చేసేదేమీ లేదని భూమా అఖిల ప్రియ అన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు.

### ఉపాధ్యాయుల సంక్షేమమే యుటిఎఫ్ లక్ష్యం - జె.ఎల్లప్ప

నందవరం,ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరము పోరాటం చేస్తూ వారి సమస్యల సాధనకు ముందుండి పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ నాయకులు దావీదు ,ఎల్లప్ప దేవపాల్ లు తెలిపారు. శనివారం నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామ సర్కిల్ నందు యూటీఎఫ్ నాయకులు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 ఆగస్టు10న ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం నేటికి 50సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ముగతి సర్కిల్ నందు సీనియర్ నాయకులు దేవసహాయం, అబ్దుల్ రహేమాన్, ఆంజనేయులు ఆవిష్కరించారు.మండల అధ్యక్ష ఉ ప్రధానకార్యదర్శులు వెంకట్రాముడు, నీలి నాగరాజు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప,జిల్లా కార్యదర్శి దేవపాల్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ప్రాంతీయవాదం,క్యాడర్ల వారిగా,మేనేజ్మెంట్ ల వారిగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకరావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్త సంఘంగా యుటిఎఫ్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు .ఆనాటి నుండి ఈరోజు వరకు ఉపాధ్యాయ సమస్యల పైన,విద్యారంగ సమస్యలపైన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు,బదిలీలో కౌన్సిలింగ్ విధానం,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు,ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం,నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘం అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, జీవో 117ను రద్దు , సిపిఎస్, జిపిఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారి నాగరాజు, శ్రీనివాసులు నరసింహులు,వీరభద్రయ్య, ఉసేనీ,నాగరాజు, పరమేష్ ,దుబ్బన్న,భాగ్యరాజు,గుమ్మల బాబు కె.రాజు,ఇస్సాక్.యం.రాజు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతో తాడో పేడోనా.....

న్యూఢిల్లీ, ఆగస్టు 10బిజెపి హై కమాండ్ తో జగన్ తాడోపేడోకు సిద్ధమయ్యారా? ఇక లాభం లేదని ఆ నిర్ణయానికి వచ్చారా? ఇండియా కూటమితో చేతులు కలపాలని చూస్తున్నారా? అందుకే పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించారు? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు వరకు బిజెపితో వైసిపి చెట్టాపట్టాలు వేసుకొని తిరిగింది. గత ఐదు సంవత్సరాలుగా బిజెపికి వైసిపి ఎనలేని సహకారం అందించింది. అవసరం ఉన్నా లేకున్నా కేంద్రం ప్రవేశపెట్టి బిల్లులకు మద్దతు తెలిపింది. ఏనాడు మారు మాట్లాడలేదు. అదే సమయంలో ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులకు తగ్గట్టు కేంద్రం వైసీపీకి సాయం అందించేది. కానీ ఎన్నికల వ్యూహంలో భాగంగా టిడిపి తో జతకట్టింది బిజెపి. రాష్ట్రంలో టిడిపి కూటమిలో , కేంద్రంలో ఎన్డీఏలో పరస్పరం అధికారం పంచుకోవడంతో.. బిజెపి సైతం వైసీపీని దూరం పెట్టాల్సి వచ్చింది. అటు వైసీపీ సైతం ఏదో నిర్ణయం తీసుకోక అనివార్య పరిస్థితి. కేంద్రంలో కీలకంగా ఉన్న టిడిపి మాట కంటే.. తమను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదని జగన్ ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే మొన్న ఇండియా కూటమి పార్టీలను సమీకరిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ మినహాయించి ఇండియా కూటమి పార్టీలన్నీ మద్దతు తెలిపాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితులు, ఏపీలో పార్టీ ఉనికికి జగన్ ఇండియా కోటమి వైపు అడుగులు వేయని పరిస్థితి ఏర్పడింది.ఎన్డీఏ ప్రభుత్వ సుస్థిరతకు తెలుగుదేశం పార్టీ కీలకం. ఆ పార్టీ గెలిచిన 16 పార్లమెంటు స్థానాలు ఎన్డీఏ కు అవసరం. అదే సమయంలో రాజ్యసభలో బిజెపి బలం తాత్కాలికంగా తగ్గింది. వైసిపి పదకొండు మంది రాజ్యసభ సభ్యుల అవసరం ఏర్పడింది.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్.

ఏలూరు,ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో ఏలూరు సత్రంపాడు , శాంతినగర్ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఒకటవ పట్టణ సీఐ రాజశేఖర్ , త్రీ టౌన్ ఎస్ఐ వారి సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రతి వాహనాన్ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వారికే కాకుండా వారి కుటుంబానికి కూడా తీరని నష్టం జరుగుతుందని కాబట్టి మద్యం సేవించి వాహనాలను నడపవద్దని వాహనదారులకు తెలియజేశారు.

## ముస్లీం పెద్దలతో మాట్లాడాలి

విజయవాడ ,టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ మీడియాతో మాట్లాడారు. ఎమైనా చట్టాలు చేసేటప్పుడు వాటి పతిష్టతకు దెబ్బ తినకుండా చూడాలి. కానీ వక్ఫ్ బోర్డు నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం జరుగుతుంది. ఈ విధంగా వున్నది అని సీఎం కి తెలియపర్చటం జరిగింది. దానితో చంద్రబాబు ఆదేశాలతో ఎంపీలకు సూచనలు ఇచ్చారు. వక్ఫ్ బోర్డు దేశంలో వున్న అతి పెద్ద సంస్థల్లో ఒకటి . ఈ భూములు ఏమైనా వివాదాలు వస్తే వక్ఫ్ బోర్డ్ ట్రిబునల్ కమిటీకి నివేదిక ఇస్తారు. కానీ ఆ కమిటీలను తొలగించి కలెక్టర్ లకు అధికారాలు ఇస్తారు.. మాకు కమిటీ లే కోనసాగాలి అని కోరాము. వక్ఫ్ అంటే దానం... ముస్లిం పేదల కోసం, మహిళల కోసం ముస్లిం అభివృద్ధి కోసం అప్పటి పెద్దలు ఏర్పాటు చేశారు. వక్ఫ్ ఆస్తులు వివాదాలు వస్తే సంబంధిత ట్రిబ్యునల్ లో విచారించే వారు. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఫైనల్ అది కూడా తీసేశారు. ఆస్థి కబ్జా చేసిన ట్రిబ్యునల్ తీర్పు తరువాత 6నెలల్లో స్వాధీనం చేసుకొనే వీలును కూడా తీసేసారు. వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని మళ్ళీ పార్లమెంట్ కి పంపించాలి అని టీడీపీ కోరుతుందని అన్నారు.వక్ఫ్ బోర్డ్ బిల్ ని టీడీపీ స్వాగతిస్తున్నాము..కానీ బిల్ పై ముస్లిం పెద్దలతో చర్చించాలి. చర్చలు జరిపిన తరువాతే బిల్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి. వైసీపీ వాళు ళ వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. బిల్ పై టీడీపీ సవరణలను స్వాగతిస్తున్నాము. ఎక్కడైతే ముస్లింలకు నష్టం జరుగుతుందో అక్కడ మేము పోరాటం చేస్తున్నాం. వైసీపీ వాళ్ళు మీకు పార్లమెంట్ లో బలం వున్నప్పుడు ఎన్ఆర్సీ ని ఎందుకు వ్యతిరేకం వ్యక్తం చేయలేదు. ఎన్డీయే ఆలయన్స్ లో వున్నా కూడా వక్ఫ్ బోర్డ్ బిల్ పై చర్చ జరగాలి అని కోరుతున్నాం. వైసిపి వాళ్లు ఎందుకు వ్యతిరేకస్తున్నారో చెప్పాలి. ముస్లిం మాట పెద్దలతో చర్చ జరిగిన తరువాత మాత్రమే బిల్ పాస్ అవుతుందని అన్నారు.

## ఆర్టీసి బస్సుల ప్రారంభోత్సవం

కర్నూలు,శనివారం కర్నూల్ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మరియు పరిశ్రమల శాఖ మంత్రి కేజీ భరత్ పాల్గొన్నారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రజల ఇబ్బందులను గమనించి తమ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలకు బస్సులు కొనుగోలు చేయడం జరిగిందని. గత పాలకులు ఆర్టీసీ పట్ల నిర్లక్ష్య ధోరణి వహించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని. ఎమ్మెల్యే చరిత అన్నారు. గత పాలకులు దోచుకో... దాచుకో అన్న రీతిలో ప్రయాణికులను ఇష్టా రీతిలో ఛార్జీలు పెంచి తీవ్ర ఇబ్బందులకు ప్రయాణికులను గురి చేశారని ఆమె అన్నారు. ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయడానికి గత పాలకులు కంకణ కట్టుకున్నారని కానీ తమ ప్రభుత్వం ప్రజా మద్దతుతో ఎన్నికైన ధృష్ట ప్రజా శ్రేయస్సు తమ లక్ష్యమని . గత పాలకులు ఖజానాను ఖాళీ చేయడంతో తమ ప్రభుత్వంప్రభుత్వానికి ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ మా ముఖ్యమంత్రి అపరచాణు క్యుడు మొట్టమొదటిగా ప్రజల ఇక్కట్లు గమనించి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ సంస్థకు బస్సులు కొనుగోలు చేసి డిపోల వారీగా పంపడం జరిగిందని పాణ్యం ఎమ్మెల్యే తెలిపారుఈసందర్భంగా మా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. కార్యక్రమంలోపలువురు ఆర్టీసీ అధికారులు నేతలు ప్రయాణికులు పాల్గొన్నారు

## నా కుటుంబమే నాపై దాడి చేస్తోంది

శ్రీకాకుళం,నా కుటుంబమే నాపై దాడి చేస్తోంది. కుటుంబ వ్యవస్థలో భర్త నిర్ణయానికి భార్య కట్టుబడి ఉండాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వాణికి రాజకీయ ఆకాంక్ష ఎక్కువ. ఓ కూతురు పెళ్లి చేశాను.. మరో కూతురి పెళ్లి చేయాల్సిఉంది మైన్ను తన పేరు మీద మార్చాలని వాణి ఒత్తిడి చేసేది. క్వారీ వద్దకు వెళ్లి డబ్బులన్నీ తనకే ఇవ్వాలంటూ రచ్చ చేసేదని అయన అన్నారు. ఇంటి గేట్లు విరగ్గొట్టి తనపై హత్యాయత్నం చేశారని భార్య వాణి, కుమార్తె హైందవితో మరి కొందరిపై అయన పోలీసులకు పిర్యాదు చేసారు. తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు. మరోవైపు, దువ్వాడ శ్రీనివాస్ ఇంటి వద్ద భార్య వాణి, పిల్లల నిరసన కొనసాగింది. రాత్రంతా దువ్వాడ ఇంటి ఆరుబయటనే భార్య వాణి , పెద్ద కుమార్తె హైందవి నిద్రించారు. ఆ సమయంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంట్లోనే వున్నారు.

## 12 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం... జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

విభారే న్యూస్ కర్నూలు, ఆగస్టు 10 :- ఈనెల 12 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం....



విబారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 10 డోన్ పట్టణం తారకరామ నగర్ కి చెందిన ఆటో డ్రైవర్ శివ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం నాడు ఉదయం మరణించాడు. శివ కుటుంబం పూర్తిగా నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న స్ఫూర్తి సేవా సమితి శివ అంత్యక్రియల కొరకు స్ఫూర్తి దాతల సహకారంతో అందిన పదివేల రూపాయల నగదుని శివ తల్లికి అందించారు. ఈ సందర్భంగా శివ భౌతిక దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆటో డ్రైవర్ శివ అంత్యక్రియలకు అడిగిన వెంటనే సాయం అందించిన దాతలకు పేరు పేరున స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు రాము, నారాయణ స్వామి, మోహన్ రెడ్డి, అంబులెన్సు శేఖర్, సోమ రామ్మోహన్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ పతాక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 10 డోన్ పట్టణం లోని పాత బస్టాండ్ జన్మభూమి కట్ట దగ్గర నేడు స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటీఎఫ్ డోన్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, పూర్వ జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, జిల్లా కార్యదర్శి బివై సుబ్బారాయుడు యూటీఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 ఆగష్టు 10న అన్ని మేనేజ్మెంట్, అన్ని కేడర్ లను కలుపుకుని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని తెలిపారు . అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యం గా, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉద్యమాన్ని ప్రారంభించిందిమన యూటీఎఫ్ సంఘం అని ఉద్ఘోదించారు. 1975 ను ఐక్య ఉపాధ్యాయ పత్రిక ను, 1980 లో డైరీ, 10వ తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్లను ప్రచురించారు. కొన్ని జిల్లాల్లో కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేశారు. అలాగే ఎమ్మెల్సీలుగా ఎన్నికై ప్రజల తరపున అన్ని సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన ఏకైక సంఘం యూటీఎఫ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, సహాధ్యక్షులు శంషాద్ బేగం, ఆర్థిక కార్యదర్శి సుమన్, గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మి కాంత రెడ్డి, మద్దిలేటి, ప్రసాద్ రెడ్డి, లతీఫ్ ,సుబ్బారాయుడు, అల్లిపీరా, రమేష్ , రహీం, బాల రంగారెడ్డి, కలాం, సుదర్శన్, రియాజ్, సంజీవరాయుడు, మురళి,అంజనప్ప, సిఐటియు నాయకులు శివరాం, శ్రీకాంత్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటా జాతీయ జెండాని ఎగురవేయాలి

విభారే న్యూస్. ఆగస్టు 10. కర్నూల్ ప్రతినిధి కర్నూలు జిల్లా పత్తికొండ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పత్తికొండ కో కన్వీనర్ గోవర్ధన్ అద్వర్యంలో శ్రీవాసవికళ్యాణమండపంలో జరిగిన ఈసమావేశంలో కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే రాయలసీమ జోనల్ ఇంచార్జి శ్రీకాపురామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త జాతీయ జెండాని ఒక పండుగ నిర్వహించుకోవాలన్నారు అనంతరం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీకునిగిరినీలకంఠ జిల్లా ఇంచార్జి శ్రీఅంకల్ రెడ్డి జిల్లా పదాధికారులు మల్లేష్ నాయుడు భగత్ నరసింహులు దండిమల్లికార్జున అసెంబ్లీ కన్వీనర్లు కో కన్వీనర్లు వేల్పులగోపాల్ గోవర్ధన్ విష్ణువర్ధన్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు మండలాల ఇన్చార్జిలు వివిధ మోర్ చాలా జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్టీసీలోని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్..






కర్నూల్లో 4 నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన మంత్రి టి.జి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి విభారే న్యూస్. కర్నూలు ప్రతినిధి.ఆగస్టు 10 :- రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కర్నూలు-1 డిపో గ్యారేజీలో 4 కొత్త బస్సులను పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ జెండా ఊపి ప్రారంభించి అనంతరం బస్సు నడిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నుండి కర్నూలు, ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్, ఆదోని నుండి కర్నూలు, కర్నూలు నుండి శ్రీశైలంకు 4 బస్సులను, గత నెలలో ఆరు బస్సులను మొత్తం 10 బస్సులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయాణించే రోడ్లలో ప్రణాళిక బద్ధంగా కొత్త బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి అన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందుగా అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. కర్నూలు బస్టాండ్లో ప్రజల సౌకర్యాలను ఇంకా అభివృద్ధి పరిచేలా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని ఆర్టీసీని ప్రణాళిక బద్ధంగా అంచలవారిగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం గత నెలలో 6 బస్సులను ఇప్పుడు 4 బస్సులను మొత్తం పది బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని ఇకనుంచి ఆర్టీసీని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు,కర్నూలు-1 డిపో మేనేజర్ సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నరసింహా ఈరన్న స్వామి శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలు...







కౌతాళం ఆగస్టు 10 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం ఉరుకుంద నందు 2024 శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా భక్తులు సౌకర్యార్థం దేవాలయం నందు వివిధ సేవా టికెట్స్ అనగా రూ. 100/-,25/-, 10/- లు, ఉచిత దర్శనము క్యూ లైన్ ఏర్పాటు చేసి ఆ క్యూ లైన్లలో త్రాగునీటి వసతి ఏర్పాటు చేసి ఉన్నారు,దేవాలయం నందు సులభముగా శ్రీ స్వామివారి దర్శనం కొరకు మూడు లైన్లు ఏర్పాటు చేసి ఉన్నారు,భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణంలో జింక్ షీట్ షీట్స్ ఏర్పాటు చేసారు,భక్తులు సౌకర్యార్థము దేవాలయ ప్రాంగణంలో నీటి ట్యాంకర్ల ద్వారా అక్కడక్కడ త్రాగునీటిని ఏర్పాటు చేసియున్నారు,భక్తుల సౌకర్యార్థము దేవాలయ ప్రాంగణంలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేసియున్నారు,స్నానాలు చేయు ప్రదేశంలో స్త్రీల కొరకు ప్రత్యేకముగా తాత్కాలిక షెడ్లు బట్టలు మార్చుకోనుటకు ఏర్పాటు చేశారు,పోలీస్ శాఖ వారి సూచనలు మేరకు పార్కింగ్ ప్రదేశంలో ఫోకస్ లైట్లు ఏర్పాటు చేసి ఆ ప్రదేశములలో వాహనములు సులభముగా తిరుగుటకు తగిన ఏర్పాట్లు చేశారు, కళ్యాణ కట్ట నందు క్షౌరకులకు భక్తుల నుండి ఎటువంటి వసూలు చేయరాదని కౌన్సిలింగ్ ద్వారా సూచనలు జారి చేశారు, క్షౌరకులకు ఎటువంటి రుసుము చెల్లించరాదని సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేసియున్నారు,టెంకాయలు విక్రయించి వారికి అధిక రేట్లకు విక్రయించరాదని దేవస్థానం వారు నిర్ణయించిన రేట్లకు మాత్రమే విక్రయించవలసినదిగా సూచనలు ఇస్తూ, బోర్డ్స్ తయారు చేసియున్నారు,కావున భక్తులకు తెలియజేయడమేమనగా దేవస్థానం వారు ఏర్పాటు చేసినటువంటి వాటిని ఉపయోగించుకొని సమయస్ఫూర్తితో తోటి భక్తులకు ఇబ్బంది కలగకుండా శ్రీ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచూ,శ్రీ స్వామివారి సేవలోఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి ఉరుకుంద వారు కోరారు

# ఫెవికాల్ వీరులుగా మారిన విద్యాధికారులను బదిలీ చేయాలి... ఎస్ఎఫ్ఐ



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 10 ప్రభుత్వా నిబంధనలను తుంగలో తొక్కి సెలవు దినాల్లో కూడా ప్రవేట్ పాఠశాల కళాశాల యజమాన్యం తరగతులు నిర్వహిస్తూ ఉంటే వారిచ్చే ముడుపులకు తలంగి వారికి తొత్తులుగా వివరిస్తున్న ఎంఈఓ ప్రభాకర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే అశోక్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి అక్బర్ బాషా డిమాండ్ చేశారు శనివారం పట్టణంలో ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు తరగతులు నిర్వహిస్తూ ఉంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలను బంధు చేయించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండవ శనివారం ఆదివారం సెలవు దినాలుగా విద్యాసంస్థలు బంధు నిర్వహిస్తా ఉంటే పట్టణంలోని కొన్ని విద్యాసంస్థలకు ఈ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు వారికి వర్తించినట్లు ప్రభుత్వం నిబంధనలు పట్టనట్లు వ్యవహరిస్తూ ఉత్తేచగా పాఠశాలలు కళాశాలలో తరగతులు నిర్వహిస్తూ ఉంటే మండల ఎంఈఓ డిప్యూటీ డిఇఓ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలను జీతాలుగా తీసుకుంటూ ప్రభుత్వం నిబంధనలు అమలు చేయాల్సింది పోయి ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల యాజమాన్యం ఇచ్చేటువంటి మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రవేట్ పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు కనీస అవసరాలు అయినవి ఉన్నాయో లేవో చూడాల్సినటువంటి ఒక బాధ్యతగల అధికారి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు ఈ విధంగా వ్యవహరించడం ఒక ప్రభుత్వ అధికారిగా వారికి సమంజసం కాదని వారన్నారు ప్రతిసారి సెలవు దినాల్లో ప్రవేట్ పాఠశాలలు తరగతులు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాలుగా వాటిని కట్టడి చేస్తా ఉంటే ఒక మండల స్థాయి అధికారి ఎందుకు కట్టడి చేయలేకపోతున్నాడో వారు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ఇంత పెద్ద ఎత్తున విచ్చలవిడిగా బహిర్గతంగా పెట్రేగిపోతూ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జలగల్లా పిల్చి పిప్పి చేసి వసూలు చేసిన ఫీజుల ద్వారా ఎంతటి అధికారంలోనైనా తమ డబ్బుతో వారు చెప్పు చేతల్లో పెట్టుకోవచ్చన్న అహంకారంతో ఈ విధంగా ప్రవేట్ పాఠశాలలు కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తా ఉంటే విద్యాశాఖ అధికారులు మాత్రం వారి అహంకారానికి కళ్లెం వేయలేకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులు బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా విద్యాశాఖలో ఫెవికాల్ అధికారులుగా స్థిరపడిన అధికారులను తక్షణమే బదిలీ చేయాలని ప్రవేట్ పాఠశాలలు కళాశాలలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన ప్రైవేట్ పాఠశాల కళాశాలపై ఎటువంటి నోటీసులు కానీ ఇవ్వకుండగా వారికి వెన్నుదన్నుగా నిలిచి పరోక్షంగా వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులపై సమగ్రమైన విచారణ జరిపించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రవేట్ పాఠశాల కళాశాలకు వత్తాసు పలుకుతూ వారి అహంకారానికి బాటలు వేస్తున్న అవినీతి విద్యాశాఖ అధికారుల పై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హాసన్. మన్సూర్. మహేంద్ర. లు పాల్గొన్నారు

## మహిళా కమిషనర్ చైర్ పర్సన్ గా కోట్ల సుజాతమ్మను ఎంపిక చేయాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 10 కోట్ల సుజాతమ్మకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా నామినేట్ చేయాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం డోన్ నియోజకవర్గస మావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైనఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూడోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమహిళా కమిషన్ చైర్ పర్సన్ గా ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు గతంలో డోన్ ఎమ్మెల్యేగా జిల్లా ఆదర్శంగా సంక్షేమ పథకాలు చేపట్టారని ప్రస్తుతం కోడుమూరు డోన్ ఎమ్మెల్యేలను గెలుపొందడంలో కోట్ల సుజాతమ్మ కృషి ఫలితమే అదేవిధంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డోన్ పర్యటనలో కోట్ల సుజాతమ్మకు ఆలూరు టికెట్ ఇవ్వలేకపోయానని ఆమెకు మంచి పదవితో న్యాయం చేస్తానని సభలో తెలియజేశారని కావున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోట్ల సుజాతమ్మకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా ఎంపిక చేయాలని సమావేశం నందు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ శ్రీ మల్లికార్జున స్వామి నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వనం లక్ష్మీదేవి అమ్మగారు సోషల్ వర్కర్ దూదేకుల సిద్దయ్య ప్రముఖ విద్యా సామాజిక సేవకుడు కొలగొట్ల కృష్ణాపురం కాల్వ ఓం నారాయణ బలిజ సంఘం నాయకులు ఎర్రగుంట్లఆలా శ్రీరాములుబీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190